### వికారాబాద్ లో వీవీఐపీల పర్యటన సందర్భంగా

# ట్రాఫిక్ మళ్లింపు

- అనంతగిరి కి రానున్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-- జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా

వివరాలు 11లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 2, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# రెండేళ్లు మీ ఇళ్లను, భూములను కాపాడుకోండి

- మా ప్రభుత్వం వచ్చాక మీ ఇళ్లను ముట్టకుండా చూసే బాధ్యత మాది
- రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కార్ ఇళ్లను కట్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చుతుంది
- రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బుల్డోజర్ రాజ్యం
- మూసీనది అభివృద్ధి పేరిట సిఎం రేవంత్ రెడ్డి కోట్ల రూపాయల చేస్తున్న స్కామ్ చేసేందుకే
- బాధితులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వివరాలు 8 లో..

### ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ కార్యాలయాలను సొంత భవనాల్లోనే
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- నార్సింగి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం బండ్లగూడ జాగిర్ పాత మున్సిపల్ కార్యాలయంలోకి మార్పు
- రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మహిళా సమైక్య భవనంలోకి మార్పు
- రెండు నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

6లో..



### బెడ్ రూం ప్రాంగణాలు

# ఆదర్శంగా ఉండాలి

### -ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మార్చి 1 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సిఖ్ విలేజ్ గాంధీ నగర్ డబుల్ బెడ్ రూం ప్రాంగణంలో ఆదివారం గాంధీ నగర్ డిగ్నిటీ హౌసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం, లెటర్ ప్యాడ్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ప్రాంగణాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సమన్వయంతో పని చేయాలని సూచించారు

6లో..






# ఘనంగా ఆదిత్య హాస్పిటల్ ప్రారంభోత్సవం

వివరాలు 7లో..

# ఉచిత వైద్య సేవల సంకల్పంతో ఆరోగ్య సదస్సు

**- ఆరోగ్య సదస్సును ప్రారంభించిన డాక్టర్ రామచంద్ర**
**- నిత్యవసర వస్తువులతో వ్యాధులు తగ్గించే చిట్కాలు**
**- జ్ఞాన సరస్వతి ఆలయ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**



**యాచారం, మార్చి 01 (ప్రజాజ్యోతి):** సమాజ సేవే లక్ష్యంగా ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో జ్ఞాన సరస్వతి దేవాలయం ద్వారా వైద్య సేవల అవసరార్థమై ఆరోగ్య సదస్సును నిర్వహించినట్లు ఆలయ వైద్య విభాగ సమన్వయకర్తలు చెప్పారు. నందివనపర్తిలో జ్ఞానసరస్వతి దేవాలయం ఆధ్వర్యంలో ఉచిత సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సును ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డా. రామచంద్ర పాల్గొని ప్రారంభించారు. నిత్యం ఎదురయ్యే అనేక వ్యాధులకు ప్రకృతిలో లభించే నిత్యావసర వస్తువులతో తగ్గించుకునే చిట్కాలను వివరించారు. కాళ్లలో ఆనలు, తిమ్మిర్లు, మధుమేహ నియంత్రణ, ఇతర సాధారణ వ్యాధులకు సహజ చికిత్సా సూచనలు చేశారు. పాల్గొన్న వారి వ్యాధుల వివరాలు సేకరించి, ప్రతి నెల ఒకటి లేదా రెండు పర్యాయాలు ఆలయం ద్వారా ఉచిత సేవలు అందిస్తామని ఆలయ వైద్య విభాగ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన ఓ మహిళ మాట్లాడుతూ.. "నేను 6 నెలలుగా యూట్యూబ్ ద్వారా డా. రామచంద్ర చిట్కాలను అనుసరిస్తున్నాను. ముందు నేను నిలబడలేని స్థితిలో ఉన్నాను. ఇప్పుడు స్వయంగా నడవగలుగుతున్నాను" అని తన అనుభవాన్ని పంచుకోవడం కార్యక్రమానికి విశేష ప్రేరణ నిచ్చిందని సభ్యులు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, వైద్య విభాగ సమన్వయకర్తలు ఐలపురం జలంధర్ రెడ్డి, కొండూరు అంజయ్య ఇతరులతో పాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు





**ఉప్పల్ మార్చ్ 1 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం వరంగల్ నుండి విచ్చేసిన కూచిపూడి మయూరి నాట్య కళాక్షేత్రం నాట్య గురువులు అరుణ రాజ్ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన లో స్వాగత నృత్యం, బ్రహ్మాంజలి, మహాగణపతిమ్, తిల్లాన, తరంగం, మరకత మణిమయ, ముద్దుగారే యశోద, అదివో అల్లదిగో, పలుకే బంగారమయేప్నా, శబ్దం మొదలైన అంశాలను హ్యాంధావి, తన్వి, తన్మయీ, లాస్య, నిహారిక, నిత్య, ఋషిత శ్రీ జాహ్నవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ

**- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





**అల్వాల్ మార్చ్ 1(ప్రజా జ్యోతి)** ఈరోజు:మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ ప్రాంతాల సమస్యలను వినతిపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యంగా ఈ క్రింది సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు:లి మచ్చ బొల్లారం డివిజన్లోని ఏడు కాలనీల డ్రైనేజీ ట్రంక్ మెయిన్ సమస్యలి మౌలాలి వినాయక నగర్ డివిజన్లో మధ్యగల వెంకటేశ్వర నగర్ కాలనీలో డ్రైనేజీ పైపులైను విషయమై ,లి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లోని సత్య రాఘవేంద్ర కాలనీ లంబాడి బస్తీలో విద్యుత్ దీపాలు వేయించాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని తొలగించాలని,లి అదేవిధంగా తాళ్ల బస్తీ నుండి మల్కాజ్గిరి వెళ్లే దారిలో రైల్వే ఆర్ యు బి వద్ద సీసీ రోడ్డు నిర్మించాలని విద్యుత్ దీపాలు వేయించాలని,లి వెంకటాపురం డివిజన్ కామాజిగూడ లో విద్యుత్ దీపాలు వేయించాలని , సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్ కరెంటు సరఫరా చేయించాలని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను నిర్మించాలని, ఖానాజీ గూడ పెట్రోల్ బంక్ అంబేద్కర్ విగ్రహం వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని, కానాజిగూడ నుండి టెలికం కాలనీ కమాన్ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా ఖానాజిగూడ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నేరేడ్మెట్ ఓల్డ్ పి ఎస్ ఎస్ ఆర్ డి జి స్కూల్ ప్రాంతంలో యువత గంజాయికి అలవాటు పడి అసభ్యంగా ప్రవర్తిస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చి క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# రక్తదానం చేయండి, ఇతరులకి ప్రాణదాతగా ఉండండి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 295 డివిజన్ లో సింధు పార్సల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో డా॥ నిఖిల్ నూతక్కి మెమోరియల్ ట్రస్ట్ వారు మరియు కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య మరియు రక్త దాన శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ఒక కీలకమైన ప్రాణాలను కాపాడే సంఘీభావ చర్య ఇది కేవలం పది నిమిషాల్లోనే మూడు ప్రాణాలను కాపాడుతుంది. సరళమైన సురక్షితమైన మరియు ఉచిత సంజ్ఞగా, రక్తదానం అవసరంలో ఉన్న రోగులకు కీలకమైన ఆశను అందిస్తుందని ప్రమాదాలు శాస్త్ర చికిత్సలు మరియు దీర్ఘకాలిక పరిస్థితులకు స్థిరమైన సరఫరాను నిర్ధారణ చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, పల్పనూరి విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు పల్పనూరి పద్మారెడ్డి, చింతా వెంకటేష్, భూపాల్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, బాల కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు..

# నిజాంపేట్ సర్కిల్ ( ఎన్టీఆర్ నగర్) స్వాగత కమాన్ లను ప్రారంభించినలిమాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ సర్కిల్ (ఎన్టీఆర్ నగర్) లో గల స్వాగత్ కమాన్ లను స్థానిక ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు స్థానిక మాజీ శాసనసభ్యులులి కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని అదే విధంగా స్థానిక ఎన్టీఆర్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు దీంతో వారు ప్రభుత్వంతో మాట్లాడి తక్షణమే వారి యొక్క సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం ఎన్టీఆర్ సంక్షేమ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇంద్రజిత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డిపల్లి సుధాకర్, నాగార్జున, మోహన్ చౌదరి ప్రవీణ్ చారి మరియు ఎన్టీఆర్ సంక్షేమ సంఘం సభ్యులు మరియు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాటు రుచులకు నాంది

- రుచికరమే కాదు... నాణ్యతే లక్ష్యం కావాలి
- మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి
- తెలంగాణ నాటు రుచులు రెస్టారెంట్ ప్రారంభం



**చేవెళ్ల, మార్చి01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద గేటు వద్ద లక్ష్మీ నర్సింలు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ నాటు రుచులు' రెస్టారెంట్‌ను మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..ప్రజలకు రుచికరమైన వంటకాలతో పాటు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడం ప్రతి హోటల్ నిర్వాహకుడి బాధ్యత అని స్పష్టం చేశారు. తెలంగాణ సంప్రదాయ నాటు వంటకాల ప్రత్యేకతను కాపాడుతూ వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకోవాలని సూచించారు. పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు స్థాపించబడటం అభివృద్ధికి సంకేతమని, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెరగడం ఆనందకరమని పేర్కొన్నారు. వ్యాపారవేత్తలకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు లక్ష్మీ నరసింహులు చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, కృష్ణా నాయక్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అత్తెలి రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, శంకర్ సత్యనారాయణ, చిన్న, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే.

- విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు అభినందించిన తుంగతుర్తి రవి



**ఉప్పల్ మార్చ్ 1 ప్రజా జ్యోతి** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో "జాతీయ విజ్ఞాన దినోత్సవం" (నేషనల్ సైన్స్ డే ) వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ,5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బోడిగె స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి మరియు అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన వివిధ వైజ్ఞానిక నమూనాలను తుంగతుర్తి రవి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి వివరిస్తున్న తీరును చూసి ఆయన ముగ్ధులయ్యారు. ?కార్యక్రమంలో తుంగతుర్తి రవి మాట్లాడుతూ? నేటి పోటీ ప్రపంచంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులను కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం చేయకుండా, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ముందంజలో ఉన్నాయి. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయం. ?ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడంలో శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి ప్రోత్సాహం వల్లనే మన విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో రాణించగలరు. సర్ సి.వి. రామన్ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి ఒక గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేను కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శంభోజు రమేష్ బాబు , ఛైర్పర్సన్ శంభోజు శ్రీలత , అకాడమిక్ ఇంచార్జి విశాల్ , డాక్టర్. రిషి అసిస్టెంట్ ప్రొఫెసర్, కె ఉదయ రాణి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తెలంగాణ, ప్రొఫెసర్ డాక్టర్. టీ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఇరాన్‌పై ఇజ్రాయిల్--అమెరికా దాడులు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం: సిపిఐ తీవ్ర ఖండన



**కుత్బుల్లాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి )**ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేపట్టిన దాడులను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా ఖండిస్తోంది. మధ్యప్రాచ్య ప్రాంతంలో శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా సామ్రాజ్యవాద శక్తులు వ్యవహరించడం ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్, అమెరికా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం. ఈ దాడుల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. సమస్యలను సైనిక దాడుల ద్వారా కాకుండా దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను ఐక్యరాజ్యసమితి తక్షణమే ఖండించి జోక్యం చేసుకోవాలి. భారత ప్రభుత్వం కూడా స్పష్టమైన వైఖరి తీసుకుని శాంతి పరిరక్షణకు కృషి చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. శాంతి, సౌహార్దం, ప్రజల జీవన హక్కుల కోసం పోరాడే శక్తులన్నీ ఈ దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిస్తున్నాం. ఉమా మహేష్ జిల్లా కార్యదర్శి

# మెడియోన్ పాలీ క్లినిక్ ప్రారంభం ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల మార్చ్ 1 ప్రజా జ్యోతి** యాప్రాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడియోన్ పాలీ క్లినిక్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు నాణ్యమైన నమ్మకమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. మెడియోన్ పాలీ క్లినిక్ ద్వారా స్త్రీ రోగాలు పిల్లల వైద్యం చర్మ వ్యాధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులు సేవలు అందించనున్నారని తెలిపారు. క్లినిక్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో సమగ్ర వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తక్కువ ఖర్చుతో ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ పోరులో వీరులెందరో అమరులయ్యారు

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్
- మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు



**యాచారం, మార్చి 01 (ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులకు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ ఆధ్వర్యంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్న తరుణంలో జాతి ఆత్మగౌరవం కోసం మాదిగ పోరాట వీరులు ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టారన్నారు. పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ మహేష్ మాదిగ, భారతీ మాదిగ ఇలా అమరులు ఎందరో తమ అసువులను కోల్పోయారని ప్రాణాలొడ్డిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయ సాధన కోసం అంకితం కావాలని చెప్పారు. కార్యక్రమంలోమండలాధికార ప్రతినిధి మస్కు యాదగిరి, నాయకులు శంకర్, చెక్క రమేష్, మస్కు మురళి, కంబాలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్యాడిల్ టేల్స్' స్పోర్ట్స్ అకాడమీ ఘనంగా ప్రారంభం

## ముఖ్యఅతిథిగా ఫిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**ఉప్పల్ మార్చ్ 1 ప్రజా జ్యోతి** బోడుప్పల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్, ఫిష్ బిల్డింగ్ గ్రౌండ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్యాడిల్ టేల్స్' (ఘ్ఖుఎశ్రీవ ఖ్శ్రీవం) స్పోర్ట్స్ అకాడమీ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ అకాడమీలో పికిల్‌బాల్, టేబుల్ టెన్నిస్ క్రికెట్ నెట్స్ సౌకర్యాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బోడుప్పల్ పరిసర ప్రాంత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాజేష్, రోహన్ రెడ్డి మరియు అకాడమీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఐద్వా సభ్యత్వం లో చేరుదాం, చేర్పిద్దాం, ఉప్పల్ సర్కిల్ కమిటీ





**ఉప్పల్ మార్చ్ 1 ప్రజా జ్యోతి** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజు సభ్యత్వం కార్యక్రమం చేయడం జరిగింది మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద, ఉప్పల్ సర్కిల్ కమిటీ అధ్యక్షురాలు, ఆర్ ఊర్మిళ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో ఒక్కరోజు సభ్యత్వం కార్యక్రమం చేయడం జరిగింది దేశంలో సగభాగంలో ఉన్న మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండదండలుగా భద్రత రక్షణ ప్రభుత్వాలు నిలబడాలని అన్నారు మద్యం మాదక ద్రవ్యాలు ఏరులై పారు తున్నాయి స్కూళ్లలో కాలేజీలలో కూడా గంజాయిలు మూటలు తయారవుతున్నాయి వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి వాటినరికట్టాలని ఐద్వా కమిటీ డిమాండ్ చేశారు సభ్యత్వం చేస్తున్న క్రమంలో అనేక సమస్యలు చెప్పడం జరిగింది స్థానిక సమస్యలు ,వివేక్ నగర్ డ్రైనేజీ సమస్యలు పలుమార్లు అధికారులకు విన్నపం చేసిన సమస్య సాల్వ్ కాలేదని వాపోయారు వెంటనే ఈ సమస్యను సాల్వ్ చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఒంటరి మహిళలకు వితంతు మహిళలకు, వికలాంగులకు , వృద్ధాప్యం పెన్షన్లు , రాలేదని అన్నారు అధికారుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరిగిన ఫలితం దక్కలేదని బాధపడ్డారు వారికి వెంటనే కొత్త పెన్షన్లు ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వము సీఎం హామీ ఇచ్చారు పెంచిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలని కోరారు అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ బాయి ,షాకీరా బేగం,పి లక్ష్మి, ఐషా ఫాతిమా ,సుజాత,కీర్తన, ఇందిర, లక్ష్మమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుడికి చేయూత చిరు కానుక అందించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి డివిజన్...** తారానగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని ఆలయం ఆవరణలో నిరాశ్రయులైన ఒంటరి వికలాంగుడికి తన సొంత ఖర్చులతో.. ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వీల్ చైర్ ను అందచేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అంతకుముందు శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కార్పొరేటర్ ని టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఒంటరి వృద్ధాప్యంలో అందులోను దివ్యంగుడికి శారీరక ఆరోగ్యం కంటే ముఖ్యంగా ప్రేమ, ఆత్మీయత,ఓపిక, కావాలని అందులో భాగంగా నా వంతు బాధ్యతగా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వీల్ చైర్ ను అందజేశానని రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించాలన్నదే తన ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,తుల్జాభవాని ఆలయ ఛైర్మెన్ బీ రాజశేఖర్ రెడ్డి,పవన్,నటరాజ్,రేణుక,శిరీష, సత్యనారాయణ,సత్యం,కిరణ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, సుధాకర్ రెడ్డి, ముసలయ్య, ప్రవీణ్,సందీప్,పప్పు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి








### -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ మార్చ్ 1 ప్రజా జ్యోతి** రామంతపూర్ పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో సెయింట్ జాన్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్ లీగ్ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి సమాజ ప్రగతికి మూలాధారం అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ ను కలిసిన కిష్టమ్మ ఎన్క్లేవ్ కాలనీ సభ్యులు




**అల్వాల్ మార్చ్1 (ప్రజా జ్యోతి)** ఆదివారం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని కిష్టమ్మ ఎన్క్లేవ్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు వారి కార్యాలయంలో కలిశారు. కాలనీలో ఎదుర్కొంటున్న పలు పౌర సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా వీధి దీపాల నిర్వహణ, అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మల ప్రూనింగ్, విద్యుత్ సరఫరా మెరుగుదలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, పార్కు సుందరీకరణ మరియు సిసి రోడ్ల ఆవశ్యకతపై సుదీర్ఘంగా చర్చించారు. కాలనీ వాసుల విన్నపానికి సానుకూలంగా స్పందించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంటనే సంబంధిత విభాగాల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కిష్టమ్మ ఎన్క్లేవ్ నూతన కమిటీ అధ్యక్షుడు బి. ఉమేష్ నాయుడు, ఉపాధ్యక్షుడు ఆనంద్ ఠాకూర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ఉమా మహేశ్వర రావు, కోశాధికారి ఆర్. చిరంజీవి, జాయింట్ సెక్రటరీ పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలపై తక్షణమే స్పందించినందుకు కమిటీ సభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువ సేవా కార్యకర్తకు జాతీయ గుర్తింపు

### - 'జాతీయ సేవా రత్న'కు క్రిష్ణ మోహన్ ఎంపిక



**చేవెళ్ల మార్చి01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డుకు చెందిన క్రిష్ణ మోహన్ ముదిరాజ్‌కు 'జాతీయ సేవా రత్న' అవార్డు వరించింది. చిన్న వయసు నుంచే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయనను బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ఆయనకు అందజేశారు. సమాజ సేవలో నిమగ్నమై ఉన్నవారిని గుర్తించి ప్రోత్సహించడం అకాడమీ లక్ష్యమని రాధాకృష్ణ తెలిపారు. యువత సేవా భావంతో ముందుకు రావాలని సూచించారు. మార్చి 15న తిరుపతిలో జరగనున్న అల్ ఇండియా బహుజన రైటర్స్ కాన్ఫరెన్స్‌లో అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్ర గోపాల్ పాల్గొన్నారు. క్రిష్ణ మోహన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# 6.45 గ్రాముల ఎండీఎంఎ పట్టిన ఎక్సైజ్ పోలీసులు



**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదాపూర్ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ అమ్మ కాలు జరుగుతు న్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లిఖిత్ అనే వ్యక్తిపై వ్యక్తి వద్ద 6.45 ఎండిఎంఎ డ్రగ్స్ లభించినట్లు ఎస్సై తెలిపారు. ఈ డ్రగ్స్ ను బెంగళూరుకు చెందిన బెంగళూరు చెందిన అఖిల్ సరఫరా చేసినట్లు నిందితుడు విచారణ వెల్లడించడంతో అఖిల్ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నిందితుడిని డ్రగ్స్ ను కొండాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## ఎంపీ ఈటల రాజేందర్ పర్యటన సందడి..





**కాప్రా, మార్చ్ 01 ( ప్రజాజ్యోతి)** హాస్పిటల్ ప్రారంభం, ఆరోగ్య శిబిరం ఆరంభం, యువజన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎంపీ ఈటల రాజేందర్ శనివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆరోగ్య, సామాజిక, యువజన కార్యక్రమాలకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. హస్తినాపురం ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఆదిత్య హాస్పిటల్‌ను ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సామ రంగారెడ్డి, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరిలో జన్ ఔషధి దివస్ సందర్భంగా ఆరోగ్య శిబిరం ఈటల రాజేందర్ 8వ ప్రధాన మంత్రి జన్ ఔషధి దివస్ సందర్భంగా తిరుమలగిరిలో నిర్వహించిన హెల్త్ చెకప్ క్యాంప్‌ను ప్రారంభించారు. బీజేపీ ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. తక్కువ ఖర్చుతో మందులు, ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ తెలిపారు. ఘట్‌కేసర్‌లో లాల్ బహాదుర్ స్మారక యువజన సంఘం భవన ప్రారంభంఅలాగే ఘట్‌కేసర్‌లో లాల్ బహాదుర్ స్మారక యువజన సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తం మీద మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఎంపీ ఈటల రాజేందర్ పర్యటన సందడి నెలకొంది. ఆరోగ్య సేవలు, సామాజిక కార్యక్రమాలు, యువజన అభివృద్ధికి ఆయన ప్రాధాన్యత ఇస్తున్నట్లు కార్యక్రమాల ద్వారా స్పష్టమైంది.

## ముగిసిన పట్నం రాజేందర్ రెడ్డి స్మారక క్రీడా పోటీలు

**ఘనంగా బహుమతుల ప్రదానం**

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**పట్నం నరేందర్ రెడ్డి హాజరు**

**38 సంవత్సరాలుగా క్రీడలకు అండగా నిలుస్తున్న మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**



**షాబాద్, మార్చి 01 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలో వారం రోజులుగా నిర్వహించిన పట్నం రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీలకు మండల వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. క్రికెట్ విభాగంలో 8 జట్లు పోటీపడగా, ఫైనల్లో షాబాద్ లెజెండ్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించి అక్షరాల రూ. 2,00,000 నగదు బహుమతి కైవసం చేసుకుంది. చేవెళ్ల జట్టు రెండో స్థానంలో నిలిచి రూ. 1,00,000 నగదు బహుమతి అందుకుంది. వాలీబాల్ విభాగంలో 14 జట్లు తలపడగా, మొయినాబాద్ జట్టు మొదటి బహుమతి రూ. 50,000 నగదు దక్కించుకుంది. పి. ఆర్. ఆర్. ఎం షాబాద్ జట్టు రూ. 30,000 నగదు బహుమతితో రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, గత 38 సంవత్సరాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేం దర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పట్నం నరేందర్ రెడ్డి, నక్క శ్రీనివాస్ గౌడ్, జడల రాజేందర్ గౌడ్, మరెడ్డి మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, కోలన్ ప్రభాకర్ రెడ్డి, కౌకుంట్ల రాజేందర్ రెడ్డి, మద్దూరి పండు, నర్సింహా రెడ్డి, వెంకట్ యాదవ్, మహేష్ యాదవ్, విక్రమ్, గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, ఆర్గనైజర్లు రమేష్ యాదవ్, ప్రవీణ్, రాము, కామెంటర్ ఎస్. డి. ఇమ్రాన్, చరణ్, రుక్మదిన్ మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు. విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# శాస్త్రీయ విజ్ఞానమే విద్యార్థుల ప్రగతికి సోపానం

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు ఏజీఎం వెంకట్ రెడ్డి పిలుపు



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 01(ప్రజాజ్యోతి)** శాస్త్రీయ విజ్ఞానమే విద్యార్థుల ప్రగతికి సోపానమని, సర్ సివి రామన్ చేసిన పరిశోధనలు నేటి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమని,ప్రపంచం ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడానికి సైన్స్ మనకు సహాయపడుతుందని, మన జీవన నాణ్యతను మెరుగుపరిచే కొత్త సాంకేతికతలు మందులు ఇతర ఆవిష్కరణలకు అభివృద్ధి చేయడానికి సైన్స్ అనుమతిస్తుందని, సహజ ప్రపంచాన్ని మరియు దానిని మనం ఎలా రక్షించుకోవచ్చు అర్థం చేసుకోవడానికి కూడా సైన్సు మనకు సహాయం పడుతుందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం వెంకట్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శమంతకమణి ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు, విలువలతో కూడిన సమాజంలో జరుగుతున్న అంశాలను సైతం వారికి వివరిస్తూ భవిష్యత్తులో వారు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేలా ఇప్పటినుండే వారికి ఆయా అంశాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి ఆర్ డి ఎల్ సైంటిస్ట్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ మేధస్సును పెంపొందించేందుకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాలు, అన్వేషణ జిజ్ఞాసను పెంపొందించడానికి ఈ సైన్స్ డే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ

# స్వదేశీ రక్షణ సామర్థ్యాలకు బలమైన అడుగు..

## -మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో సీసీపీటీ వాహనం ఏహెచ్ఎస్పీ బదిలీ..



**కాప్రా, మార్చి 01 (ప్రజాజ్యోతి)** స్వదేశీ రక్షణ ఉత్పత్తుల అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా, క్యారియర్ కమాండ్ పోస్ట్ ట్రాక్డ్ (సీసీపీటీ) వాహనానికి సంబంధించిన అథారిటీ ఆఫ్ హోల్డింగ్ సీల్డ్ పర్టిక్యులర్స్ (ఏహెచ్ఎస్పీ) అధికారిక బదిలీ కార్యక్రమం ఫిబ్రవరి 27న మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో నిర్వహించారు. ఈ సీసీపీటీ వాహనాన్ని కాంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ రూపకల్పన చేసింది. ఇది స్వీయ చోదక ఆర్టిలరీ గన్ల సమర్థ వినియోగానికి కమాండ్ వాహనంగా పనిచేస్తుంది. భారత సైన్యం అవసరాలకు అనుగుణంగా బీఎంపీ--2 విస్తరించిన చాసిస్‌పై అభివృద్ధి చేసిన ఈ వాహనం, ముందువరుస ప్రాంతాల్లో కె--9 వజ్రా స్వీయ చోదక గన్లతో సమన్వయంగా పని చేయగలదు. ఏహెచ్ఎస్పీ బాధ్యతను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అష్యూరెన్స్ ఆధ్వర్యంలోని కంట్రోలరేట్ ఆఫ్ క్వాలిటీ అష్యూరెన్స్ (ఇన్‌ఫెంట్రీ కాంబాట్ వెహికిల్స్) కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో, డీజీక్యూఏ, మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మరియు భారత సైన్యానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీసీపీటీ లో సమగ్ర కమాండ్, కంట్రోల్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థ (ఐ--త్రి--క్యాట్) అమర్చబడింది. ఇది రెజిమెంటల్ మరియు బ్యాటరీ స్థాయిలో కమాండ్ పోస్ట్‌గా వినియోగించుకునేలా రూపొందించబడింది. డ్రైవర్, గన్నర్‌తో పాటు ఏడుగురు సిబ్బంది సౌకర్యవంతంగా ప్రయాణించే విధంగా వాహనం రూపకల్పన చేశారు. ఈ బదిలీతో మార్చి 2026 నాటికి 41 ఉత్పత్తి వాహనాలను సర్వీసులకు అందించే ప్రక్రియ సులభతరమవుతుంది. స్వదేశీ సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి చేసిన ఈ వాహనం భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయనుంది.



# వసంతనగర్ డివిజన్,ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**-మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ముందుంటుంది**

**- సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయం**

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, మార్చి 01 (ప్రజా జ్యోతి) :**మనిషి కనీస అవసరాలు అయిన తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్‌లోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–2లో ఆదివారం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మాకినేని యాకనారాయణ (వినోద్) తన సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడంతో పాటు, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన సభలో కాలనీ వాసులు తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న బండి రమేష్ ని మాకినేని యాకనారాయణ (వినోద్)ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ధర్మారెడ్డి కాలనీలో నీటి సమస్యపై స్పందన కాలనీ పార్క్‌లో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో వాకింగ్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను శ్రద్ధగా విన్న రమేష్, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యలపై కీలక ప్రకటనలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని రమేష్ పేర్కొన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మూసాపేట వై జంక్షన్ వద్ద రూ. 180 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జేఎన్టీయూ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులు చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రమేష్ తెలిపారు. కూకట్ పల్లి లో ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరుగుతోందని చెప్పారు. యువతకు సమీపంలోనే నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే కెపిహెచ్బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. ఈ ఆసుపత్రి పూర్తి అయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

**ప్రజలతో నేరుగా మమేకం**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే లక్ష్యంగా కాలనీల్లో పర్యటనలు కొనసాగిస్తున్నామని రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా చౌదరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వినోద్, రంగమోహన్ రావు, భాను ప్రకాష్, రజిత, పిడికిడి గోపాల్ చౌదరి, శివ చౌదరి, ధర్మారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్త ఎస్. ఎస్. కాలనీ పెద్దలు సంపత్ రెడ్డి, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ కార్యాలయాలను సొంత భవనాల్లోనే
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- నార్సింగి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం బండ్లగూడ జాగిర్ పాత మున్సిపల్ కార్యాలయంలోకి మార్పు
- రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మహిళా సమైక్య భవనంలోకి మార్పు
- రెండు నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, మార్చి 01 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుండి ప్రభుత్వ సొంత భవనాల్లోకి తరలించే ప్రక్రియలో భాగంగా రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లోని మహిళా భవనంలోకి, నార్సింగి గండిపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బండ్లగూడ జాగిర్ పాత మున్సిపల్ కార్యాలయంలోకి మార్చారు. ఆదివారం ప్రభుత్వ భవనాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సబ్ రిజిస్ట్రార్లు అరవింద్ బాబు,ఆంజనేయులు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని ఆదా చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చడం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగంగా పారదర్శకంగా అందుతాయని అన్నారు. ప్రజలు ఈ మార్పును గమనించి, రిజిస్ట్రేషన్ సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు అశోక్ యాదవ్, సాగర్ గౌడ్, హరీష్ గౌడ్, సామ ఇంద్రపాల్ రెడ్డి, మహేష్, లలిత్, శ్రవణ్ కుమార్, రామకృష్ణ, ప్రేమ్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుండోజీ రంగాదాసు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన కార్యవర్గ ఎన్నిక



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చ్ 01 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బండరావిరాల గ్రామంలో గుండోజీ రంగదాసు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించబడింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు బండరావిరాల గ్రామ సర్పంచ్ శ్రీ కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అభివృద్ధి, విద్య మరియు సామాజిక సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ క్రింది సభ్యులను వివిధ బాధ్యతలకు ఎంపిక చేశారు. నూతన కార్యవర్గ సభ్యుల వివరాలుసలహాదారులు, కోదాసు శ్యామ్ సుందర్, నెమరగోముల ముత్యాలు, ఏర్పుల నవీన్ కుమార్. అధ్యక్షులు : ఏర్పుల నరేష్ప్రధాన కార్యదర్శి: కొత్త ప్రశాంత్ గౌడ్ఉపాధ్యక్షులు: కందికంటి నిఖిల, నెమరగోముల కరుణ్, ఒంగూరి రమేష్. కోశాధికారి: కందికంటి మధుసహాయ కార్యదర్శులు: పిల్లి పూజిత, ఏమ్ముల శివ శంకర్. ఈ సందర్భంగా సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని, నూతన కార్యవర్గం గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ట్రస్ట్ ద్వారా విద్యా పరమైన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఏర్పుల నరేష్ మరియు ఇతర సభ్యులు తమపై ఉంచిన నమ్మకానికి సర్పంచ్ గారికి, అడ్వైజర్లకు మరియు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా విద్యార్థులకు విద్యనందిస్తున్న ట్యూటర్లను ట్రస్ట సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్ గారు, వార్డు సభ్యులు గుండ్ల భవాని – శివ ముదిరాజ్ గారు, ఏర్పుల హరికృష్ణ గారు గ్రామ యువకులు కందికంటి కృష్ణ గారు, ట్యూషన్ పాయింట్ కమాండర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలి

## - గ్రేహౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు
## - శ్రీరామ కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ స్టోర్ ప్రారంభం

**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):** యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని గ్రేహౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. చేవెళ్లలో యువకులు మల్లేష్ యాదవ్, రమేష్ నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీరామ కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్' స్టోర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ వంటి సహజ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదిస్తే వ్యాపారంలో విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, చన్‌వెల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శివానంద తదితరులు పాల్గొన్నారు.



# బెడ్ రూం ప్రాంగణాలు ఆదర్శంగా ఉండాలి: ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, మార్చి 1 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సిఖ్ విలేజ్ గాంధీ నగర్ డబుల్ బెడ్ రూం ప్రాంగణంలో ఆదివారం గాంధీ నగర్ డిగ్నిటీ హౌసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం, లెటర్ ప్యాడ్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ప్రాంగణాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రాంగణ అభివృద్ధి, పరిశుభ్రత, భద్రత వంటి అంశాల్లో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. "మన నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూం ప్రాంగణాలు మిగిలిన ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలి. నివాసితులు ఐక్యంగా ఉండి అభివృద్ధికి తోడ్పడాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ లెటర్ ప్యాడ్‌ను ఆవిష్కరించి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, డబుల్ బెడ్ రూం వాసులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో ఊరి వాగుకు మరమ్మత్తులు

## - మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్



**షాబాద్, మార్చి 01( ప్రజా జ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని కొమరబండ గ్రామంలో వర్షాకాలంలో కురిసిన వర్షాల కారణంగా వాగు దెబ్బతిని రైతుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గుర్తించి వెంటనే స్పందించిన మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ తన సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... అనునిత్యం వ్యవసాయ రైతులు వాగు దాటి వెళ్లలేని పరిస్థితి నెలకొందని, దానివల్ల వారు సకాలంలో పంటను మార్కెట్ కు తరలించలేని పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని దానివల్ల వారు తీవ్ర నష్టం చవిచూస్తున్నారని. అలాగే వచ్చే ఉగాది పండగ పురస్కరించుకొని గ్రామంలో శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఉత్సవాలు (జాతర) జరుగుతాయని అధిక సంఖ్యలో భక్తజనం వచ్చే దారి సరిగా లేకపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఈ మరమ్మత్తుల వల్ల ప్రజ రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలిగామడ కొమరబండ ఉమ్మడి మాజీ సర్పంచ్ ఆవంచ దేవేందర్ రెడ్డి, నాయకులు కుమ్మరి జంగయ్య,గంధం రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అస్మత్‌పేట్ 264వ డివిజన్‌లో కాలనీ సమస్యలపై వినతిపత్రం

### -మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు నివేదించిన లైన్స్ టౌన్ వాసులు



**బోయిన్‌పల్లి, మార్చి 1 (ప్రజా జ్యోతి):** హాస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని లైన్స్ టౌన్ కాలనీ శ్రీహరి హై స్కూల్ లైన్ ప్రాంత నివాసితులు తమ ప్రాంత సమస్యలను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య, సీసీ రోడ్డు అవసరం, స్ట్రీట్ లైట్లు, కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి సమస్యలను కార్పొరేటర్ కి వివరించారు. మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కాలనీ వాసుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నరేష్, వరలక్ష్మి, జేమ్స్, ప్రవీణ్, మేరీ, కిరణ్, లావణ్య, స్వప్న, పద్మ, మల్లేష్, శివ, అజయ్ పాల్గొన్నారు. హుఅదేవిధంగా అపార్ట్మెంట్స్ ప్రతినిధు లు బుర్రి యాదగిరి, శ్యాంసుందర్, మక్కల మ హేష్, మోహన్, గణేష్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ యాదవ్కి తదితరులు హాజరయ్యారు.

# కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** న్యూ జడ్జెస్ కాలనీ ఫేజ్--1 అసోసియేషన్ పోచబోయిన జగదీశ్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారికి తెలియజేసి, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేలా చూస్తాను" అని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షణ్ముకా చారి, చింతల యాదయ్య,మాధవ రెడ్డి, బిక్షపతి గౌడ్,సుకుమార్, శివ,సతీష్

# డాక్టర్ వ్యాసబట్ట శ్రీవాణి చౌదరి కి ఉమెన్స్ ఎక్సెలెన్స్ అవార్డు



**ఉప్పల్ మార్చ్ 1 ప్రజా జ్యోతి** సామాజిక సేవ మహిళా సాధికారత రంగాలలో విశేష కృషి చేసిన తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్ చైర్ పర్సన్ వ్యాసభట శ్రీవాణి చౌదరి కి ఉమెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2026 ( మహిళా కీర్తిరత్న ) చేయనున్నారు కళా సాహిత్య సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సవ్యసాచి గ్రూప్స్ శ్రీశ్రీ కళ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో అవార్డు అందజేయనున్నారు మహిళల అభ్యున్నతికి నిరంతరము కృషి చేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను వ్యాసభట శ్రీవాణి చౌదరిని ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు మార్చి 3 2026 విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయము బెంజ్ సర్కిల్లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో అవార్డు అందజేయనున్నారు ఈ సందర్భంగా ఆమె సేవలను ప్రశంసిస్తూ పలువురు అభినందనలు తెలిపారు మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తాం

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### -బండ్లగూడ జాగిర్ పరిధిలోని మూసి పక్కన ఉన్న ఎస్టీపి ప్లాంట్ల గురించి ఎమ్మెల్యేలను కలిసిన కాలనీవాసులు



**రాజేంద్రనగర్, మార్చి 01 (ప్రజా జ్యోతి)** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తాం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ పరిధిలోని రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, గణేష్ నగర్ కాలనీ, కేకే వసూల్ కాలనీవాసులు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పక్కన ఉన్న గురించి వారికి ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. ఎస్టిపి ప్లాంట్ల వల్ల తమ కాలనీలలో ఉన్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతారని, దీనిపై పుణరాలోచించి ప్రజలకు ఇబ్బంది పడకుండా కృషి చేయాలని ఎమ్మెల్యేకు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల విజ్ఞప్తి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ఎస్టిపి ప్లాంట్ పై మరోసారి అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అసౌకర్యం కలవకుండా పనిచేస్తామని కాలనీవాసులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంతో మాజీ డిప్యూటీ పూలపల్లి రాజేందర్ రెడ్డి తో పాటు కాలనీవాసులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఫోరం ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్ గుప్తా నియామకం

### -బాధ్యతయుత పాలనకు సమాచార హక్కు చట్టం కీలకం

### -డాక్టర్ కొమ్మోజు రమేష్



**మేడ్చల్, మార్చి 1 (ప్రజాజ్యోతి):** మేడ్చల్‌లో ఫోరం ఫర్ ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏజీయస్ అసోసియేట్స్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు టి. రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ కొమ్మోజు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె. వెంకట వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్మోజు రమేష్ మాట్లాడుతూ సమాజంలో పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు సమాచార హక్కు చట్టం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టాన్ని ప్రజలు ఎలా వినియోగించుకోవాలి, దరఖాస్తులు ఎలా ఇవ్వాలి, అప్పీలు ఏ విధంగా వెళ్లాలి అనే అంశాలపై సభ్యులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే మానవ హక్కుల ప్రాముఖ్యత గురించి వివరించి, ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకొని వాటిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె. వెంకట వేణు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారం దిశగా సంస్థ సభ్యులు పనిచేయాలని సూచించారు. ఎవరైనా ప్రజలు తమ సమస్యలతో రాష్ట్ర అధ్యక్షులు లేదా జిల్లా అధ్యక్షులను సంప్రదించినప్పుడు ఆ సమస్యను రాతపూర్వకంగా స్వీకరించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్య సరైనదని భావిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సభ్యులకు సూచించారు. సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్ గుప్తా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కె. స్వాతి,ఎన్. సతీష్ రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, ప్రసాద్, సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు, ఆర్టిఐ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆదిత్య హాస్పిటల్ ప్రారంభోత్సవం

### -ముఖ్య అతిథులుగా హజరైనా ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** హస్తినాపురం డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ లో ఆదిత్య హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్,ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నతమైన వైద్య సేవలు ఆధునిక టెక్నాలజీతో అందించడానికి వీలు కల్పిస్తున్న సంస్థ ఆదిత్య హాస్పిటల్ అని అన్నారు. హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ శ్రీలత, డాక్టర్ చంద్ర మాట్లాడుతూ... మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రధానంగా పిల్లలు,మహిళలకు 24/7 అత్యవసర సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. మహిళలు,పిల్లల సురక్షణలో అత్యధిక ప్రమాణాలు కట్టుబడి ఉంటాయని వైద్య ప్రమాణాలు మరింత బలోపతం చేయడానికి తోడ్పాటు అందిస్తామని ఆధునిక సౌకర్యాలతో అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో ప్రథమ శ్రేణిలో ఆదిత్య హాస్పిటల్ ఎల్లవేళల ముందుంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,హస్తినాపురం మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్, పద్మానాయక్,హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్,వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్లు మీ ఇళ్లను, భూములను కాపాడుకోండి

**-మా ప్రభుత్వం వచ్చాక మీ ఇళ్లను ముట్టకుండా చూసే బాధ్యత మాది**

**-రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కార్ ఇళ్లను కట్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చుతుంది**

**-రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బుల్డోజర్ రాజ్యం**

**-మూసీనదీ అభివృద్ధి పేరిట సిఎం రేవంత్ రెడ్డి కోట్ల రూపాయల చేస్తున్న స్కామ్ చేసేందుకే**

**-బాధితులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది**

**-బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

మూసీ బాధిత కుటుంబాలతో మూసీ దండు మార్చ్ పాదయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్తిక్ రెడ్డి









**రాజేంద్రనగర్, మార్చి 01 (ప్రజా జ్యోతి)** రెండేళ్లు మీ ఇళ్లను, భూములను కాపాడుకోండి తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వమే అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం మూసీ ప్రాజెక్టులో భాగంగా పెద్ద ఎత్తున తమ ఇళ్లను, భూములను, అపార్ట్‌మెంట్లను కోల్పోతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బండ్లగూడ జాగిర్ పరిధిలోని హైదర్ షా కోట్, మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బాధితులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు. మూసీ బాధితుల కోసం వారు నిర్వహించిన 'మూసీ దండు మార్చ్' పాదయాత్రలో మూడున్నర కిలోమీటర్ల పాటు అనేకమంది బాధితులను కలుస్తూ కేటీఆర్ ముందుకు సాగారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ దగ్గర జరిగిన సమావేశంలో కేటీఆర్ బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయాంలో లక్షలాది మంది పేదలకు ఇళ్లను కట్టిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చిన రెండేళ్ల కాలంలో పేదల ఇళ్లను కొలుస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఒకవైపు దేశంలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీతో పాటు మిగిలిన నేతలంతా చెబుతుంటే, తెలంగాణలో జరుగుతున్న ఈ బుల్డోజర్ రాజ్యం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. రేవంత్ పంపిస్తున్న సంచుల కట్టల కోసం చూడనట్లు వదిలేస్తున్నారన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రజల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే తన పనిగా పెట్టుకున్నారన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఒక్క ప్రాజెక్టు గాని కట్టారా కేవలం విధ్వంసమే తన విధానంగా పెట్టుకుని ముందుకు పోతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రెండేళ్లు తమ భూములను, అపార్ట్‌మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని, ఈ పోరాటంలో బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, తిరిగి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా, వేడుకున్నా, చివరికి పసిపాపల పట్ల కనికరం చూపాలని కోరినా, కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ, బెదిరింపులకు దిగుతూ విధ్వంసానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసి అభివృద్ధి పేరుతో సీఎం బారీ స్కాంకు తెర లేపాడు, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం తన అనుచరులకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం కోసం మూసీ పేరుతో భారీ స్కామ్‌కు తెరలేపారని, ఇందుకోసం పేదల ఇళ్లను పణంగా పెడుతున్నారన్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్‌లో దమ్మయాత్ర ఘన ముగింపు

**-480 కి.మీ కాలినడకతో బౌద్ధ భిక్షువుల శాంతి సందేశం**

**-యాత్రలో పాల్గొన్న తెలంగాణ సమత సైనిక్ దళ్ నాయకులు**





**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):** గౌతమ బుద్ధుడు బోధించిన శాంతి, సోదరభావ సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పే దమ్మయాత్ర ఆదివారం నాగార్జునసాగర్‌లో ఘనంగా ముగిసింది. థాయిలాండ్‌కు చెందిన భిక్షువులతో పాటు పలు దేశాల బౌద్ధ భిక్షువులు, భారత భిక్షువులు కలిసి నిర్వహించిన ఈ యాత్రకు మార్గమధ్యంలో ప్రజలు విశేష స్పందన తెలిపారు. కర్ణాటకలోని కలబురిగి (గుల్బర్గా) బుద్ధ విహారంలో ప్రారంభమైన ఈ దమ్మయాత్ర దాదాపు 480 కిలోమీటర్ల మేర కాలినడకన సాగింది. ఆయా ప్రాంతాల గుండా ప్రయాణించిన భిక్షువులకు బౌద్ధ అనుయాయులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనేక చోట్ల ప్రజలు వారితో కలిసి కొంతదూరం నడిచి ఐక్యత చాటారు. చివరి రోజు నల్గొండ జిల్లా పెద్దవూర నుంచి బుద్ధవనం, నాగార్జునసాగర్ వం-కు నిర్వహించిన కాలినడకలో తెలంగాణ రాష్ట్ర సమతా సైనిక్ దళ్ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. సుమారు 16 కిలోమీటర్ల మేర సాగిన ఈ దశలో రాష్ట్ర అధ్యక్షుడు మాల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేష్, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు గుజ్జుక మల్లన్నతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాచనపల్లి రామస్వామి హాజరయ్యారు. పెద్దవూరలో సమతా సైనికుల సల్యూటేషన్‌తో ప్రారంభమైన కార్యక్రమం, బుద్ధవనం ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలతో ముగిసింది. కళాకారుల నృత్యాలు, శాంతి సందేశాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది.

# శంషాబాద్ లో ఘనంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, మార్చి 01 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రంగారెడ్డి శంషాబాద్ లో ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకుల సమక్షంలో కార్తీక్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని, భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ రాష్ట్ర సభ్యులు కొలన్ ప్రదీప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, చిన్నగండు రాజేందర్, పరమేశ్వరి నరేందర్, వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, రాఘవేందర్ రెడ్డి, గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**చౌదర్ గూడలో మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మార్చి 01 (ప్రజా జ్యోతి)** మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర మహోత్సవ వేడుకలు ఈ జాతర మహోత్సవ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చౌదరి గూడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం, నాయకులు కుమార్ యాదవ్ ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాన్న వాళ్ళ కుమార్ యాదవ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మల్లన్న జాతర నిర్వహించడం ఎన్నో సంవత్సరాలుగా వస్తుందని, ఈ పవిత్రమైన మహిళల జాతర సందర్భంగా గ్రామంలోని ఉన్న ప్రతి ఒక్కరు దేవాలయానికి వచ్చి ఎంతో పవిత్రతతో బోనాలు చేయడం జరుగుతుందన్నారు. మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనడం స్వామిని దర్శించుకోవడం తనకి ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదర్ గూడా గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం, నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, ఉపసర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నాయకులు గణేష్ గుప్త, బండి గోపాల్ యాదవ్, నీరటీ రాజు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, దవనాకర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, నాన్నవాళ్ల కుమార్ యాదవ్, దేవేందర్, మల్లేష్, మొండె కుమార్ యాదవ్, శ్రీనివాస్, కుమార్ గౌడ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జయదేవ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కార్పొరేటర్, అల్వాల్ సిఐ






**అల్వాల్ మార్చ్ 1 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాంతానికి చెందిన జయదేవ్ 18 ఏళ్ల కూతురు గౌతమి రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో కోమాలోకి వెళ్లింది. అప్పటి నుంచి నగరంలోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జీవన్మరణ పోరాటం సాగించింది. వైద్యులు అన్ని విధాలుగా ప్రయత్నించిన ప్పటికీ, ఆమె ఆరోగ్యం మెరుగుపడలేదు. శనివారం మధ్యాహ్నం ఆమె పరిస్థితి మరింత విషమించి చివరికి కన్నుమూసింది. చిన్న వయసులోనే గౌతమి మృతి చెందడం కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది. గౌతమి మృతిపై మాజీ కార్పొరేటర్ శాంత్రీ శ్రీనివాస్ రెడ్డి, డోలి రమేష్, అల్వాల్ సీఐ ప్రశాంత్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారితో పాటు స్థానికులు, సహచరులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా జరగనున్న హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా యారి వేడుక

**బంజారాహిల్స్,మార్చి1(ప్రజాజ్యోతి)** : హోలీ ఆన్ వీల్స్‌తో, హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా భారతదేశంలో అత్యంత ఎక్కువగా జరుపుకునే పండగలలో ఒకదానిని స్నేహపు లెన్స్ ద్వారా తిరిగి వీక్షించి గతంలో ఎన్నడూ చోటుచేసుకోని ఒక దృశ్యాన్ని సృష్టించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిసిస్ గ్రూప్ ఇండియా 'టీమ్ స్పిరిట్' ద్వారా రూపొందించిన ఈ యాక్టివేషన్ గతంలో జరిగన హోలీ వేడుకలకు భిన్నంగా నిజజీవిత స్నేహితులు, హాస్యనటులు తన్మయ్ భట్, ఆదిత్య కులశ్రేష్ఠ (కుల్లూ)తో పాటు రూపకర్తలు అనుజ్ గుప్తా, ఐశ్వర్య మోహన్‌రాజ్‌ను ఒకచోట చేర్చిందన్నారు. విశాలమైన వేదిక లోపల అధిక-పనితీరుగల రెండు కార్లు, రంగుల ట్యాగ్ హై-ఆక్టేన్ గేమ్‌లో ఊహించని పాత్రలుగా మారాయన్నారు. ఈ యాక్టివేషన్ గురించి హెడ్ ఆనందిత దత్తా మాట్లాడుతూ, "హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడాలో మేము స్నేహాన్ని కేవలం ఒక భావోద్వేగంగా కాకుండా యువ భారతదేశం జీవితాన్ని ఎలా గడుపుతుందో రూపొందించే సాంస్కృతిక శక్తిగా చూస్తాము. గత సంవత్సరం ప్రారంభించిన మా 'ఫస్ట్స్ విత్ ఫ్రెండ్స్' సూత్రం ఆధారంగా, యారి జామ్: హోలీ ఆన్ వీల్స్ ఆ స్ఫూర్తిని కొత్త మార్గంలో జీవం పోస్తుంది. ఇది మరింత సమకాలీన దృక్పథంతో లోతుగా ఇమిడిపోయిన పండగకు కొత్త రూపం. మేము వేడుకను కేవలం సంప్రదాయంగానే కాకుండా దీనిని ఒక మైమరపింపజేసే, మరపురాని భాగస్వామ్య అనుభూతిగా సృష్టించాలనుకున్నాము. సంస్కృతిలో భాగంగా ఉండటంతో పాటు స్నేహితులకు ఎల్లప్పుడూ గుర్తుండిపోయే ఒక ఉన్నతమైన, మొట్టమొదటి అనుభూతిని సృష్టించడమే ఒక బ్రాండ్‌గా హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా వారి ఆశయం" అన్నారు. శాచీ డ శాచీ ఆఫీసర్ కార్తిక్ స్మెటాచెక్ మాట్లాడుతూ, మెక్‌డోవెల్స్ - ఫస్ట్స్ విత్ ఫ్రెండ్స్ కోసం మా కొత్త వేదికలో రూపొందించిన రెండవ పెద్ద ప్రచారం ఇది. స్నేహితులు కలిసి వచ్చి కొంత సందడి సృష్టించడానికి హోలీ సరైన సందర్భం. హోలీ పార్టీని విభిన్నమైన రూపొందించిన ఈ హై-ఆక్టేన్ వేడుకలో ఆశ్చర్యం, దృశ్యం రెండింటి సరైన మిశ్రమం ఉందిని అన్నారు.

## ఆడబిడ్డ ఆరోగ్యమే దేశానికి సౌభాగ్యం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :మొరిశెట్టి సంతోష్ కుమార్** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం మన మోడీ సంకల్పం తో బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా హెచ్ పి వి టీకా పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి 28వ తారీకు నుండి అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయస్సు లోపు బాలికలందరికీ ప్రతి బాలిక టీకా తీసుకునేలా ప్రోత్సాహం కల్పించిన నరేంద్ర మోడీ ఈ అవకాశాన్నిఉపయోగించుకోని ఆడబిడ్డలను క్యాన్సర్ ,ముప్పు నుండి కాపాడుకోవాలని భారతీయ జనతా పార్టీ మనసురాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు మురిసెట్టి సంతోష్ కుమార్ఈ సందర్భంగా అన్నారు

# ఘనంగా శ్రీ రెయిన్‌బో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

### విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి

### శ్రీ రెయిన్‌బో స్కూల్ చైర్మన్ శ్రీలత



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 01(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలతలో శ్రీ రెయిన్ బో స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, శ్రీ రెయిన్ బో పాఠశాల చైర్మన్ శ్రీలత, డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్, మహిపాల్ రెడ్డిలతో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్లెం నవజీవన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా వారిని అన్ని రంగాలపై పట్టు సాధించేలా వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో శ్రీ రెయిన్ బో యాజమాన్యం ముందు వరుసలో నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా అలరించాయి. అనంతరం చైర్మన్ శ్రీలత, డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్, మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామన్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా శారీరక శ్రమ అవసరాన్ని గుర్తించి విద్యార్థులకు ఆటపాటల్లోనూ తర్ఫీదు అందిస్తున్నామన్నారు. వార్షికోత్సవ వేడుకలను ఇలా ఘనంగా నిర్వహించుకోవడం వలన విద్యార్థుల్లోనూ నూతన ఉత్తేజం మొలకెత్తుతుందన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం తమ సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యజ్ఞ విజయవంతానికి అంతా భాగస్వాములు కావాలి

- శ్రీ సర్వసౌభాగ్య దేవిత్రయ గీత జ్ఞాన యజ్ఞం

**రాష్ట్ర బ్రాహ్మణ సంఘం చైర్మన్ మురుగుంట్ల రాజేశ్వర శర్మ**

- మే జూన్ నెలలో 108 హోమ గుండాలచే యజ్ఞం



**యాచారం, మార్చి 01 (ప్రజాజ్యోతి):** నందివనపర్తి సిద్దేశ్వరాలయంలో మే, జూన్ నెలలో 108 హోమ గుండాలచే శ్రీ సర్వ సౌభాగ్య దేవిత్రయ గీత జ్ఞాన యజ్ఞం కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులచే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బ్రాహ్మణ సంఘం చైర్మన్ మురుగుంట్ల రాజేశ్వర శర్మ పాల్గొని మాట్లాడుతూ అతి పురాతనమైన సిద్దేశ్వర ఆలయాన్ని ఆధీనంలోకి తీసుకొచ్చి పునర్నిర్మాణం కోసం ముందుకొచ్చిన గ్రామ ప్రజలకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. నందివనపర్తికి గొప్ప చారిత్రాత్మక నేపథ్యం ఉందని ఈ క్రమంలో సిద్దేశ్వరాలయ పునర్నిర్మాణానికి 108 హోమ గుండాలచే శ్రీ సర్వ సౌభాగ్య దేవిత్రయ గీత జ్ఞాన యజ్ఞం విజయవంతానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆలయం అభివృద్ధి చెందడంతో గ్రామం కూడా రోజురోజుకు అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ అతి పురాతనమైన సిద్దేశ్వరాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని ముక్తకంఠంతో తెలిపారు. సమావేశ అనంతరం 108 హోమగుండాలచే నిర్వహించే శ్రీ సర్వ సౌభాగ్య దేవిత్రయ గీత. జ్ఞాన యజ్ఞం విజయవంతానికి ప్రత్యేక కమిటీని ఎన్నుకున్నారు. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొంగళ్ళ జోగి రెడ్డి, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మాజీ ఎంపిటిసి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగరి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ మాణిక్యాంబ సమేత సోమ లింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు

### చిన్నరావిరాల సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణ వేడుకలు

### భారీగా తరలివచ్చిన భక్తులు



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 01 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని చిన్న రావిరాల గ్రామపంచాయతీలో శ్రీశ్రీశ్రీ మాణిక్యాంబ సమేత సోమ లింగేశ్వర స్వామి 19వ వార్షిక కళ్యాణ రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పబ్బతి బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్న రావిరాల గ్రామం నుంచి కాకుండా పరిసర ప్రాంతాల నుండి మహిళ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి. వేద మంత్రోచ్చరణాల నడుమ వేద పండితులు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ వేడుకలకు విచ్చేసిన భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ చిన్న రావిరాల గ్రామ సర్పంచిగా తనకు అవకాశం రావడం శ్రీశ్రీశ్రీ మాణిక్యాంబ సోమలింగేశ్వర స్వామి వార్ల కృపనే అన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తన గ్రామ ప్రజలకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించిన స్వామివార్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షర అకాడమీ వార్షికోత్సవం వేడుకలు

## -ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి మల్లయ్య






**మొయినాబాద్: మార్చ్ 01 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్‌కు చెందిన అక్షర అకాడమీ వార్షికోత్సవం 2026ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి ఏర్పాట్లు చేశారు యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సంయుక్తంగా ఈ వేడుకలను శనివారం, ఫిబ్రవరి 28, 2026న మధ్యాహ్నం 3:00 గంటలకు మొయినాబాద్‌లోని పెద్దమంగళారం రోడ్డుపై ఉన్న పద్మావతి గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండల విద్యాశాఖాధికారి శ్రీ మల్లయ్య హాజరు అయ్యారు, గౌరవ అతిథిగా భారతీయ వెటరన్స్ ఆర్గనైజేషన్ (భారత్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఆర్మీ అధికారి వి. రవీందర్ రావు విచ్చేయనున్నారు. అక్షర అకాడమీ చైర్మన్ శ్రీ జైనా హన్మంత్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, బహుమతుల ప్రదానం, ప్రతిభా సత్కారాలు ఈ వార్షికోత్సవంలో ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహించబడుతున్నాయి. తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, ప్రజలు భారీగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యం కోరింది. మీ సాన్నిధ్యం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపి, వారి భవిష్యత్తుకు దారితీస్తుందని నిర్వాహకులు తెలిపారు,

# కలెక్టర్ సార్ జెర మా మండల ఆఫీస్ వైపు చూడండి

## -కోటపల్లి మండల ప్రజలు
## -ఇచ్చిన ఫైల్ ఇవ్వలేవు అని దబాయిస్తున్న అధికారులు
## -జిన్నారం జీపీవో రమేష్ పనితీరు సరిగా లేదు
## -ఫైల్ ఇచ్చింది ఇయ్యానిధి ఏ సీసీ ఫుటేజ్‌లో చూడాలి

**కోటపల్లి మార్చి (01):**కోటపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు తెల్ల బట్టలు వేసుకుని వచ్చినవారికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నవారికి మాత్రమే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయి సామాన్యులు ఇచ్చిన పత్రాలు ఎక్కడో మూలాన పడేస్తున్నారు. జిన్నారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల బొవ్వయ్యను మా తండ్రి చుక్కయ్య నాకు పైరాలసిస్ వచ్చి ఇంటిపాటునే ఉంటున్న మా నాన్నది మరణ ధృవీకరణ పత్రం తీసుకోవడంలో మాకు తెలియక ఆలస్యమైంది దీంతో మరణ ధృవీకరణ పత్రం ఇవ్వాలని మండల కార్యాలానికి మా భార్య అయినా యాదమ్మను పంపించాను యాదమ్మ ఏం చెయ్యాలో తెలియక కోటపల్లి మండల కేంద్రంలో చదువుకున్న ఒక వ్యక్తిని పట్టుకుని డెత్ సర్టిఫికెట్ కు సంబంధించిన పత్రాలన్నీ ఆయనతో పాటు కలిసి మండల తహసిల్దార్ కార్యాలయంలో అప్పజెప్పి వచ్చింది దీనికి సమాధానం అధికారులు పంచనామాకు వస్తాము వెళ్ళండి అని చెప్పారు సరే అని అక్కడి నుండి నా బార్య అయిన యాదమ్మ ఇంటికి తిరిగి వచ్చింది నెల రెండు నెలలు మూడు నెలలు అయినా కూడా ఎవ్వరు కూడా పంచనామాకు రాకపోవడంతో మండల కేంద్రంలోని వ్యక్తికి ఫోన్ చేసి అడగగా అతడు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళాడు వెళ్లి సార్ ఎర్రోళ్ల చుక్కయ్య అప్లికెంట్ దారుడు బొవ్వయ్య ది డెత్ సర్టిఫికెట్ ఎంత వరకు వచ్చింది అనగా జిపివో రమేష్ అనే అధికారి ఇచ్చిన సమాధానం ఎప్పుడు ఇచ్చారు ఇన్ని రోజులకు వస్తే ఎలా అని ఫైల్ వేతకడం స్టార్ట్ చేసి కొద్దిసేపైనకా మీరు అసలు ఫైల్ ఇవ్వలేరు మీరెవరో నేను చూడడం ఇప్పుడే ఫస్ట్ టైమ్ అని ధబాయించినట్లు మాట్లాడడం మొదలెట్టారు లేదు సార్ ఇచ్చాము అని అంటే మీరు ఏమన్నా చేసుకోండి ఫైల్ నా దగ్గర లేదు మీరు ఇయ్యలేరు అని దబాయిస్తూ మాట్లాడుతున్నారు.

**జీపీఓ రమేష్ పనితీరుపై మండిపడుతున్న దరఖాస్తుదారునీ బార్య**

నా పేరు యాదమ్మ మా ఆయనకు కాళ్ళు చేతులు పని చెయ్యవు నేను మహిళను ఇప్పుడు



మళ్ళీ ఎక్కడకి వెళ్ళి నోటరీ తీసుకురావాలి మీసేవకు ఎలా తిరగాలి ఇప్పుడు నేనేం చెయ్యాలి మండల ఆఫీస్ అంటే మాలాంటి పెదోళ్ళకు న్యాయం జరగదా ఆఫీస్ లో ఇచ్చిన ఫైల్ ఇవ్వలేరు మిమ్మల్ని నేను చూడలేను ఇప్పుడే చూస్తున్న అని అనడం ఏం చేసుకుంటారో చేసుకోండి అని ధబాయించడం ఆ అధికారికి సరైంది కాదు ఫైల్ ఇచ్చామా....? ఇయ్యాలేమా...? అని తెలియాంటే సీసీ టీవీ లు ఉన్నాయా అందులో చూపించాలా మేము ఏం చెయ్యాలి ఏం చెప్పాలి ఆ అధికారికి ఎవరు సమాధానం చెప్పాలి మాలాంటి సామాన్యుల బతుకులు ఇంతేనా ఎవరు మాకు న్యాయం చేసేదని యాదమ్మ ఆవేదనను వ్యక్తం చేసింది. ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు సైతం మాట్లాడుకుంటున్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## -చెన్గెష్‌పూర్ లో డ్వాక్రా భవన నిర్మాణం పనులు
## -పరిశీలించిన గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ గౌడ్

**తాండూరు మార్చ్ 1 ప్రజా జ్యోతి:-** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెన్గెష్‌పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నివాస ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన ముళ్ళకంచాలు, మురుగునీటి కాలువలను జేసిబి సహాయం తో చదును చేయించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. రూ 10లక్షల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న డ్వాక్రా భవనం నిర్మాణం పనులు కూడ వేఘంగా జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఈ భవనం పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అదేవిదంగా అసంపూర్తి గా గ్రామ పంచాయతీ భవనాన్ని పూర్తి చేయడం కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నామ న్నారు. రూ 5 లక్షల



నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను కూడ త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యుడు గుండప్ప, గ్రామస్తులు నిజాం సాబ్,పాండు గౌడ్,కోట్రిక నరేష్, మహేష్ గౌడ్,గొట్లపల్లి బస్సయ్య తదితరులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో పిల్లలతో సహా ఇంటి నుండి వెళ్లిపోయిన గృహిణి







**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 01(ప్రజాజ్యోతి)** కుటుంబ కలహాలతో ఓ గృహిణి తన పిల్లలతో సహా ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగిరాని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునగనూరు గ్రామం ఇందిరమ్మ కాలనీలో నివసించే పోలోజు రవీంద్ర చారి(40),రజిత(35) భార్యాభర్తలు. రవీంద్ర చారి వృత్తి రీత్యా కార్పెంటర్ కాగా తన భార్య గృహిణి. ఈ క్రమంలో రవీంద్ర చారి రజిత ఇద్దరి మధ్య కుటుంబ సమస్యలతో గొడవ చోటు చేసుకుంది. దీంతో రజిత తన ఇద్దరు కుమార్తెలు సాత్విక (12), రిత్విక(10)లను వెంటబెట్టుకొని ఫిబ్రవరి 28 శనివారం ఉదయం ఎని మిది గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీంతో రవీంద్ర చారి చుట్టుపక్కల ఇళ్లల్లో బంధువుల వద్ద పరిసర ప్రాంతాల్లో ఆరా తీసిన ఫలితం లేదు. దీంతో రవీంద్ర చారి ఆదివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. మి స్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లుగా ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

# ఎంపీ ఈటల రాజేందర్ ఇఫ్తార్ వేడుకల్లో





**అల్వాల్ మార్చ్ 1 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సమీపంలోని జయలక్ష్మి గార్డెన్ వద్ద బోహ్రా ముస్లిం సమాజం నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతాల మాణిక్య రెడ్డి, నాయకులు రాఘవ రెడ్డి, సూర్య, మోహన్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బోహ్రా ముస్లిం సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సామూహికంగా ఉపవాస విరమణ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అతిథులు రంజాన్ పవిత్రత, సామరస్య సందేశాన్ని ప్రస్తావిస్తూ సమాజ ఐక్యతకు బలంగా నిలవాలని కోరారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో స్నేహభావంతో ముగిసింది.

# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

## - సల్బత్తాపూర్ సర్పంచ్ బాలయ్య

**బంట్వారం మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** ఈషా హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని సల్బతాపూర్ సర్పంచ్ బాలయ్య పేర్కొన్నారు, మండల పరిధిలోని సల్బత్తపూర్ గ్రామంలో ఆదివారం ఈషా హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, డాక్టర్లు గ్రామస్తులకు పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ బాలయ్య మాట్లాడుతూ,,, ఈషా హాస్పిటల్ వైద్య బృందం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఈషా హాస్పిటల్ ఎండి భరత్ రెడ్డి, సీఈవో వంశీ, ఈషా హాస్పిటల్ మార్కెటింగ్ మెంబర్స్ అశోక్,రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

## -బాధిత కుటుంబానికి న్యాయం కోరుతూ గ్రామస్తుల ధర్నా



**మోమిన్ పేట్ మార్చి 1. (ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మొరంగపల్లి గ్రామంకు చెందిన రూకాల పాండు (60) రోడ్డు దాటుతుండగా, దేవరంపల్లి గ్రామంకు చెందిన అంతనోళ్ల లాజర్ (27) వేగంగా వస్తూ ఆయనను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పాండు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆదివారం చికిత్స పొందుతూ పాండు మృతి చెందారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి రోడ్డుపై భైఠాయించి ధర్నాకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేశారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా



**బంట్వారం మార్చి 1 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో (మోడల్ స్కూల్)2026 -27 విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్లైన్ అప్లికేషన్ గడువు మార్చి 10 వరకు పొడిగించడం జరిగిందని ప్రిన్సిపల్ బ్యూలా తెలిపారు,6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కోరుతున్నట్లు ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బ్యూలా మాట్లాడుతూ,,, ఏప్రిల్ 19 తేదీన పరీక్ష ఉంటుందని అన్నారు, ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం

## -శుభాకాంక్షలు చెప్పిన కురుమ సంఘం ప్రతినిధులు



**తాండూరు మార్చ్ 1 ప్రజా జ్యోతి :-** తాండూర్ పురపాలక సంఘం చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులకు తాండూరు నియోజకవర్గ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం లభించింది. తాండూరు పట్టణ శివారులోని బీరప్ప దేవాలయం వద్ద పురపాలక సంఘం చైర్ పర్సన్ దంపతులకు సంఘ ప్రతినిధులు సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. బడుగు బలహీన వర్గాల కు చెందిన వారు ఉన్నత పదవులు అధిరోహించడం సంతోషంగా ఉందన్నారు. తాండూరు పురపాలక సంఘాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గం కుర్వ సంఘం అధ్యక్షుడు నాగారం జగదీష్, కార్యదర్శి పూజారి పాండు, అల్లాపూర్ ఉప సర్పంచ్ కుర్వ శ్రీనివాస్,జిన్గూర్తి నర్సిములు,పట్టణ అధ్యక్షుడు మరాఠ నర్సిములు, చీమల నర్సిములు, సతీష్, కోహిర్ గోపాల కృష్ణ, అంజిలయ్య, కుర్వ గోపాల్, పూజారి మల్లప్ప తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య ముద్దుబిడ్డలైన చైర్మన్ మరియు కౌన్సిలర్లకు ఆర్యవైశ్య జిల్లా మహాసభ ఆధ్వర్యంలో ఘన సన్మానం

## ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కటుకం శివకుమార్ గుప్తలు



**కోడంగల్ మార్చ్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా తో పాటు పరిగి , తాండూరు , వికారాబాద్, మున్సిపాలిటీలలో గెలిచిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ లందరికీ శాలువా పూలమాల మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా, వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా లు హాజరై మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన ఆర్యవైశ్య ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ ఆర్య వైశ్యులు సమాజ సేవలో ముందు ఉంటారని రాజకీయాలకు వచ్చేసరికి వెనకబడుతున్నారని రాజకీయాలలో ఆర్యవైశ్యులకు ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోకూడదని ఏ పార్టీ నుండి గెలిచినా సరే మీరు గెలిచిన ఆ యొక్క పోస్టుకు వన్నె తేవాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికల తర్వాత అందరూ కలిసిమెలిసి ఉండాలని రాజకీయాలలో ఏ ఏ స్థాయి ఎన్నికల్లో గెలిచిన ఆర్యవైశ్యులు తమ తమ పరిధిలో ఉన్న ఆర్యవైశ్యుల బాగోగులను చూసుకోవాలని తమ తోటి ఆర్యవైశ్యులకు అండగా నిలబడి చేయూతనిస్తూనే సమాజంలోని ప్రజలందరికీ సహాయ సహకారాలు అందిస్తూ గ్రామానికి రాష్ట్రానికి దేశానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. అనంతరం కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ గతంలో మా తాతగారు నందారం వెంకటయ్య , బాబాయి నందారం సూర్యనారాయణ లు ఎమ్మెల్యేలుగా పనిచేశారని వారి తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు తిరుపతి రెడ్డి ల చొరవతో ఇప్పుడు కొడంగల్ మున్సిపల్ చైర్మన్గా అవకాశమొచ్చిందని తెలుపుతూ రాజకీయాల్లో ఆర్యవైశ్యుల తరఫున జిల్లా లో అయినా రాష్ట్రంలో అయినా ఏదైనా ప్రభుత్వపరంగా పదవి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని , గత 50 సంవత్సరాల నుండి తమ కుటుంబానికి నమ్మకంగా అండగా ఉంటున్న వారందరికీ సరియైన న్యాయం చేయాలంటే జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో ఏ పదవి ఇచ్చిన తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని జిల్లాలో ఏ ఆర్యవైశ్యుడికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో తమ కుటుంబానికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి సోదరుడు ఇనుముల తిరుపతి రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు . అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులందరూ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంత పద్మనాభ ఆలయం చెరువులో రెండు ఎకరాల భూమి ఆర్యవైశ్యులకు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించారు. రెండు ఎకరాల భూమి లో అన్నదాన సత్రాలు నిర్మిస్తామని జిల్లా ఆర్యవైశ్య మహాసభ లో తీర్మానించారు. కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్కం శివ కుమార్ గుప్తా మరియు మహాసభ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి బాలేశం గుప్తా తాండూర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కొట్రికే విజయలక్ష్మి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు యాష్కీ శిరీష జిల్లా కార్యదర్శి మాలే లక్ష్మణ్ గుప్తా కోశాధికారి ఆకారపు రాజు గుప్తా జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సోమా రమేష్ కుమార్ గుప్తా షరాబ్ శ్రీనివాస్ పరిగి సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా వీరేశం వేముల కిరణ్ వికారాబాద్ సంఘం లో యాష్కీ సునీల్ శ్రీనివాస్ తాండూర్ కోడంగల్ సంఘాల సభ్యులు కోస్గి తిప్పయ్య సర్ కటకం వీరేందర్ ఆలంపల్లి శ్రీనివాస్ కోడూర్ వినోద్ కొట్రికే శ్రీనివాస్ నీలా విశ్వనాథం ఎల్లయ్య కటకం వెంకటేష్ గౌరీ చిదిరి వీరన్న పవ-నకుమార్ శేఖర్ మధు స్వాతి సవిత అనిత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# వికారాబాద్ లో వీవీఐపీల పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

## - అనంతగిరి కి రానున్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## -- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి1( ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని అనంతగిరి ప్రాంతాల్లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర ప్రముఖులు రేపు పర్యటించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. పర్యటన నేపథ్యంలో వికారాబాద్ నుండి తాండూర్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలు, అలాగే తాండూర్ నుండి వికారాబాద్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వచ్చే వాహనాలను మళ్లిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ వాహనాలు బుగ్గ రామలింగేశ్వర స్వామి రోడ్, మెరినాట్స్ మీదుగా జైదుపల్లి వెళ్లే రహదారులను ప్రత్యామ్నాయ మార్గాలుగా వినియోగించాలని సూచించారు. అదేవిధంగా, ఎస్ ఏ పి కాలేజీలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను తీసుకురావడం, తీసుకెళ్లే వాహనాల కోసం కాలేజ్ ప్రాంగణం బయట ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. పరీక్షల సమయంలో ట్రాఫిక్ పోలీసుల ద్వారా ప్రత్యేక



పర్యవేక్షణ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి పోలీసు అధికారులకు సహకరించాలని, భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్‌కు సంబంధించిన సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# తొల్కట్టలో బాలుడి హత్య కేసు ఛేదన

## ఇద్దరు నిందితులు అరెస్ట్ జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

**మొయినాబాద్ :మార్చ్ 01 ( ప్రజా జ్యోతి)** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 7 సంవత్సరాల బాలుడి అనుమానాస్పద మృతి కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఫిబ్రవరి 27, 2026న మొయినాబాద్ మండలం తొల్కట్ట గ్రామంలో బాలుడు తన ఇంటి ముందు నీటితో నిండిన డ్రమ్‌లో పడి మృతి చెందిన ఘటనపై బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థల పరిశీలన, సాక్షుల వాంగ్మూలాలు, పంచనామా, శవపరీక్ష నివేదికలు మరియు సాంకేతిక ఆధారాల సేకరణతో విచారణను ముందుకు తీసుకెళ్లారు. దర్యాప్తులో భాగంగా పిర్యాదుదారురాలు తనకు వరుసకు మరిది అయిన కనకమామిడి వంశీపై అనుమానం వ్యక్తం చేయడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వంశీతో పాటు కనకమామిడి అళివేలు కలిసి ముందస్తుగా పథకం రచించి బాలుడిని హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ సంబంధం విషయంపై గ్రామంలో చర్చలు జరగడం వల్ల కక్ష పెంచుకుని ఈ దారుణానికి పాల్పడినట్లు వెల్లడైంది. సేకరించిన ఆధారాలపై ఫిబ్రవరి 28న నిందితులను అరెస్ట్ చేసి, మార్చి 1న గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. ఈ కేసు దర్యాప్తులో సబ్-ఇన్‌స్పెక్టర్ ఎన్. వెంకన్న, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ చి. ఉపేందర్ మరియు వారి బృందం సమన్వయంతో పనిచేసి తక్కువ సమయంలో కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించారు,